ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

ఇది కద నిజం
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

శుక్రవారం 02-01-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక :208 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## తాగునీటిలో కలిసిన డ్రైనేజీ నీరు..

### ఏడుగురు మృతి100 మందికిపైగా ఆస్పత్రిపాలు, ఇద్దరు అధికారులపై వేటు


2 లో

మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నగరంలో కలుషిత నీరు పెను విషాదాన్ని నింపింది. భగీరథ్‌పురా ప్రాంతంలో మున్సిపల్ నీటిని తాగిన సుమారు 7 మంది ప్రాణాలు కోల్పోవడం తీవ్ర దుమారం రేపుతోంది. ఆ నీటిని తాగిన మరో 100 మందికి పైగా అస్వస్థతకు గురై ఆస్పత్రి పాలయ్యారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు. అయితే దేశంలోనే అత్యంత స్వచ్ఛమైన నగరంగా పేరొందిన ఇండోర్ నగరంలో ఈ ఘటన చోటుచేసుకోవడం తీవ్ర కలకలం రేపుతోంది.

భగీరథ్‌పురా ప్రాంతంలో గత కొన్ని రోజులుగా సరఫరా అవుతున్న మున్సిపల్ నీటిని తాగిన స్థానికులు.. వాంతులు, విరేచనాలు, తీవ్రమైన డీహైడ్రేషన్‌కు గురయ్యారు. తాజా నివేదికల ప్రకారం.. ఈ ఘటనలో ఇప్పటివరకు ఏడుగురు మరణించినట్లు తెలుస్తోంది. 116 మందికి పైగా వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మెయిన్ నీటి సరఫరా పైప్‌లైన్ పైన ఒక మరుగుదొడ్డి నిర్మించారని.. ఆ పైప్‌లైన్ లీకేజీ వల్ల అక్కడ ఉన్న డ్రైనేజీ నీరు తాగునీటిలో కలిసిపోయిందని ప్రాథమిక విచారణలో అధికారులు తేల్చారు.

అయితే డిసెంబర్ 25వ తేదీ నుంచి సరఫరా అవుతున్న నీరు తీవ్ర దుర్వాసన వస్తోందని స్థానికులు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

## రైతులకు యూరియా కష్టాలు.. మంత్రి తుమ్మల కీలక ప్రకటన


2 లో

తెలంగాణలో యూరియా కొరత లేదని ప్రభుత్వం నొక్కి చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో రైతుల అవస్థలు మాత్రం తగ్గడం లేదు. ఒకవైపు సచివాలయం వేదికగా మంత్రి సమీక్షలు నిర్వహిస్తుంటే.. మరోవైపు గ్రామాల్లో రైతులు తెల్లవారుజామునే చలిలో క్యూలైన్లలో నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం సచివాలయంలో యూరియా పంపిణీపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎక్కడా ఎరువుల కొరత లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2 లక్షల టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని ఇప్పటికే 4 లక్షల టన్నులను రైతులకు అందజేశామని వెల్లడించారు.

మండల అధికారులు, ఏఓలు క్షేత్రస్థాయిలో పర్యటించి సరఫరాను పర్యవేక్షించాలని ఆదేశించారు. సాంకేతికత వినియోగంపై స్పందిస్తూ.. మొబైల్ యాప్ ద్వారా ఇప్పటికే సుమారు లక్ష మంది రైతులు 3.19 లక్షల బస్తాల యూరియాను కొనుగోలు చేశారని మంత్రి వివరించారు. మంత్రి ప్రకటనలు ఎలా ఉన్నా.. ఖమ్మం జిల్లా కొణిజర్లలో బుధవారం కనిపించిన దృశ్యాలు పరిస్థితి తీవ్రతను చాటిచెబుతున్నాయి.

## తొలి వందే భారత్ స్లీపర్ ఈ రూట్‌లోనే..

### ప్రకటించిన రైల్వే మంత్రి


2 లో


రైలు ప్రయాణికులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎంతో ఆత ృతగా ఎదురుచూస్తున్న వందే భారత్ స్లీపర్ రైళ్లు త్వరలో పట్టాలెక్కనున్నట్లు ప్రకటించింది. తొలి రైలు గౌహతి-కోల్‌కతా మధ్య అందుబాటులోకి రానున్నట్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ గురువారం ప్రకటించారు. ఈ రైలు సేవలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

విలేకరు సమావేశంలో అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. 'వందే భారత్ స్లీపర్ రైలు టెస్ట్ డ్రైవ్ పూర్తైంది. త్వరలో ఈ రైళ్లు ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. తొలి రైలు గౌహతి-కోల్‌కతా మధ్య అందుబాటులోకి వస్తుంది. రాబోయే రోజుల్లో ఈ మార్గంలో వందే భారత్ స్లీపర్ రైలు సేవలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభిస్తారు. వందే భారత్ స్లీపర్.. ప్రయాణికులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలు, మెరుగైన భద్రత, రాత్రిపూట సుదూర ప్రయాణాలకు ఆధునిక ప్రయాణ అనుభవాన్ని అందిస్తుంది' అని తెలిపారు. జనవరి 18-19 తేదీల్లో ఈ ప్రారంభోత్సవం ఉండొచ్చని ఈ సందరరేగా కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

వందేభారత్ స్లీపర్182 వేగం

భారతీయ రైల్వేశాఖ ప్రతిష్టాత్మకంగా వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఇప్పటికే దేశవ్యాప్తంగా పలు మార్గాల్లో ఈ రైళ్లు పరుగులు తీస్తున్నాయి. 2019లో ప్రారంభించిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు మంచి ఆదరణ లభిస్తున్నది. ఈ క్రమంలో రైల్వేశాఖ స్లీపర్ వర్షన్ అందుబాటులోకి తెచ్చింది. ఈ వందే భారత్ స్లీపర్ రైళ్లు మరికొన్ని రోజుల్లో పట్టాలెక్కించేందుకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగానే ఇప్పటికే ఈ రైలుకు ట్రయల్ రన్స్ చేపడుతున్నారు. రైలు వేగాన్ని పెంచేందుకు పలు పరీక్షలు నిర్వహిస్తున్నారు.


## అణుశక్తి కేంద్రాల సమాచారాన్ని పంచుకున్న ఇండియా, పాకిస్థాన్



2 లో

భారత్, పాకిస్థాన్ దేశాలు అణుశక్తి కేంద్రాల సమాచారాన్ని పంచుకున్నాయి. అణు కేంద్రాల జాబితాను రెండు దేశాలు గురురువారం ఇచ్చి పుచ్చుకున్నాయి. అటామిక్ కేంద్రాలపై దాడి చేయరాదు అన్న ఉద్దేశంతో ఆ స్థావరాల వివరాలను రెండు దేశాలు పరస్పరం పంచుకున్నాయి. సుమారు మూడు దశాబ్దాల నుంచి ఈ ప్రక్రియ కొనసాగుతున్నది. పెహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సింధూర్ తర్వాత రెండు దేశాల మధ్య సరైన సంబంధాలు లేవు. అయినా కానీ రెండు దేశాలు పూర్తి స్థాయిలో అణు కేంద్రాల సమాచారాన్ని అందజేసుకున్నాయి.

# కూలీల సమస్యకు పరిష్కారం



- జనవరి నుంచే పూర్తి స్థాయిలో వ్యవసాయ యాంత్రీకరణ
- రూ.101.83 కోట్ల బడ్జెట్‌తో పథకానికి ఊపిరి
- ఎస్సీ-ఎస్టీ మహిళా రైతులకు 50% సబ్సిడీ
- ఎం-ప్యానెల్ విధానం ద్వారా పారదర్శక కొనుగోలు
- జియో ట్యాగింగ్, ఏఐ టెక్నాలజీతో యంత్రాల పర్యవేక్షణ
- చిన్న, సన్నకారు రైతులకు పెద్ద ఊరటగా పథకం
- 15 రకాల వ్యవసాయ పనిముట్లకు సబ్సిడీ
- రాష్ట్రవ్యాప్తంగా 5.50 లక్షల దరఖాస్తులు
- ఇతర రాష్ట్రాల కూలీలపై ఆధారపడే అవసరం తగ్గే అవకాశం


తెలంగాణ రాష్ట్రంలోని రైతాంగానికి సాగు పనుల్లో ఎదురవుతున్న కూలీల కొరతను అధిగమించేందుకు ప్రభుత్వం ఒక కీలక అడుగు వేస్తోంది. ఈ జనవరి మాసం నుండి వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలులోకి తీసుకువచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఆధునిక యంత్రాల వినియోగం ద్వారా సాగు వ్యయాన్ని తగ్గించి.. రైతులకు ఆర్థికంగా వెసులుబాటు కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశం. ఈ పథకం కింద 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం సుమారు 101.83 కోట్ల రూపాయలను కేటాయించింది.

మిగతాది 2 లో

### పందెం కట్టి పెన్ను మింగిన విద్యార్థి.. మూడేళ్ల తర్వాత కడుపు నొప్పి


2 లో

### స్విట్జర్లాండ్ పేలుడు ఘటన.. 40కి చేరిన మృతుల సంఖ్య


2 లో

### ఫిబ్రవరి 1 నుంచి భారీగా పెరగనున్న సిగరెట్, పాన్ మసాలా ధరలు


2 లో

### తాళం వేసిన అధికారి ఇంటి నుంచి 75 లక్షల నగదు రికవరీ



2 లో

### న్యూఇయర్ వేళ రష్యాపై భారీ డ్రోన్ దాడి.. 24 మంది మృతి


2 లో

### మున్సిపల్ ఎన్నికల్లో వింత ఘటన.. ప్రత్యర్థి ఫారాలు చింపేసి ఏం చేశాడంటే..!


2 లో

### ముగ్గురు చిన్నారులను హత్య చేసి ఆత్మహత్య చేసుకున్న తండ్రి..!


2 లో

### డిసెంబర్‌లో సరికొత్త రికార్డు సృష్టించిన యూపిఐ ట్రాన్సాక్షన్లు



2 లో

దేశంలో డిజిటల్ పేమెంట్స్ రోజురోజుకూ ఆదరణ పొందుతోంది. యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ ఫేస్) వాడకంలో భారత్ సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. తాజాగా నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన డేటా ప్రకారం.. డిసెంబర్ లో మన దేశంలో యూపీఐ ట్రాన్సాక్షన్లు భారీగా పెరిగాయి. ఒక్క నెలలోనే ఏకంగా 21.6 బిలియన్ లావాదేవీలు జరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి.

### కొత్త సంవత్సరంలో బిగ్ షాక్.. రూ. 111 పెరిగిన సిలిండర్ ధర



2 లో

గత కొద్ది నెలలుగా స్థిరంగా ఉంటున్న గ్యాస్ సిలిండర్ ధరలను ఆయిల్ కంపెనీలు భారీగా పెంచాయి. నూతన సంవత్సర వేళ వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు పెంచుతూ చమురు మార్కెటింగ్ కంపెనీలు నిర?యం తీసుకున్నాయి. జనవరి 1 అమల్లోకి వచ్చేలా 19 కిలోల కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధరను రూ. 111 పెంచాయి. ఈ పెంపుతో దేశ రాజధాని ఢిల్లీలో 19 కిలోల కమర్షియల్ సిలిండర్ ధర రూ. 1691.50 కి చేరుకుంది. అలాగే రాష్ట్ర రాజధాన హైదరాబాద్ నిన్నటి వరకు 1595.50కి లభించగ.. పెరిగిన ధరతో నేటి నుంచి రూ. 1706. 50 లకు ధరకు అందుబాటులో ఉంది.

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
శుక్రవారం 02-01-2026

## పందెం కట్టి పెన్ను మింగిన విద్యార్థి.. మూడేళ్ల తర్వాత కడుపు నొప్పి రావడంతో

స్నేహితుల మధ్య చాలెంజ్ లు విసురుకోవడం కామనే. ఇలాంటి సరదాలతో చాలా మంది ప్రాణాల మీదకు తెచ్చుకున్న ఘటనలు చూశాం. అయితే సహచర విద్యార్థులతో రూ.50 పందెం కట్టి పెన్ను మింగిన 9 తరగతి విద్యార్థి ఘటన కలకలం రేపింది. మూడేళ్ల క్రితం ఈఘటన జరగగా ఇప్పుడు తీవ్రమైన కడుపునొప్పి రావడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరులోని కొత్తపేటకు చెందిన శ్రీనివాసరావు, లక్ష్మీ సుజాతల కుమారుడు మురళీకృష్ణ(16) ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. ఇటీవల తీవ్రమైన కడుపునొప్పి వచ్చినా ఆ విషయం తల్లిదండ్రులకు చెప్పకుండా దాచాడు.

అలా విషయం వెలుగులోకి

డిసెంబర్ 18న కడుపునొప్పితో విలవిల్లాడుతుండటంతో ఏం జరిగిందో తెలియక అతడి తల్లిదండ్రులు ఆందోళన చెందారు. అయినా మురళీ కృష్ణ మాత్రం అసలు విషయం చెప్పలేదు. అయితే మూడేళ్ల కిందట పందెం కాసి పెన్ను మింగిన విషయాన్ని స్నేహితులు మురళీకృష్ణ తల్లిదండ్రులకు చెప్పడంతో వారు షాక్‌కు గురయ్యారు. వెంటనే చికిత్స కోసం గుంటూరు జీజీహెచ్ కు తరలించారు. అక్కడ వైద్యులు మురళీకృష్ణ కు సీటీ స్కాన్ చేసి కడుపులో పెన్ను ఉన్నట్లు నిర్ధారించారు. అనంతరం ఎలాంటి శస్త్రచికిత్స లేకుండానే కడుపులోనుంచి పెన్నును బయటకు తీయడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## స్విట్జర్లాండ్ పేలుడు ఘటన.. 40కి చేరిన మృతుల సంఖ్య

నూతన సంవత్సరం వేళ స్విట్జర్లాండ్ లో పెను విషాద ఘటన చోటుచేసుకుంది. బార్ లో న్యూ ఇయర్ వేడుకలు జరుగుతుండగా.. స్థానిక కాలమానం ప్రకారం అర్థరాత్రి 1.30 గంటలకు భారీ శబ్దంతో పేలుడు జరిగింది. స్కీ రిసార్ట్ నగరం క్రాన్స్ మోంటానాలో ఉన్న బార్ లో జరిగిన ప్రమాదంలో మ ృతుల సంఖ్య 40కి చేరిందని అధికారులు తెలిపారు. పేలుడు ధాటికి భారీగా మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. పోలీసులు, రెస్క్యూ టీమ్స్, అగ్నిమాపక సిబ్బంది స్పాట్ కు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాద సమయంలో బార్ లో 100 మందికి పైగా ప్రజలు ఉన్నట్లు సమాచారం. మ ృతుల సంఖ్య మరింత పెరిగే ఛాన్స్ ఉందని పోలీసులు, అధికారులు చెబుతున్నారు. ఈ పేలుడుకు గల కారణాలు ఇంకా తెలియలేదని, దానిపై దర్యాప్తు చేస్తున్నామని స్థానిక పోలీసులు వెల్లడించారు. బాధిత కుటుంబాలకు సమాచారం అందించేందుకు ప్రత్యేక హెల్ప్ లైన్ ఏర్పాటు చేశారు. భారీ పేలుడుతో ఆ ప్రాంత ప్రజలు ఉలిక్కిపడ్డారు. పేలుడుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

## డిసెంబర్‌లో సరికొత్త రికార్డు సృష్టించిన యూపిఐ ట్రాన్సాక్షన్లు

మొదటి పేజీ తరువాయి

వీటి విలువ రూ.27.97 లక్షల కోట్లుగా నమోదవ్వగా.. గతేడాదితో పోలిస్తే లావాదేవీలు 29 శాతం పెరిగింది.

యూపీఐతోపాటు పెరిగిన ఐఎంపీఎస్ ట్రాన్సాక్షన్లు

2025 నవంబర్ నెల కంటే డిసెంబరులో లావాదేవీలు పెరగడంతో.. డిజిటల్ చెల్లింపులకు ఎంత డిమాండ్ ఉందో స్పష్టంగా కనిపిస్తోంది. డిసెంబరులో రోజువారీ సగటు లావాదేవీల విలువ రూ.90,217 కోట్లుగా ఉండగా.. రోజుకు సగటున 698 మిలియన్ లావాదేవీలు జరిగాయి. యూపీఐ లావాదేవీలతో పాటు ఐఎంపిఎస్ ట్రాన్సాక్షన్లు కూడా పెరిగాయి. డిసెంబర్ నెలలో రూ.6.62 లక్షల కోట్ల విలువైన లావాదేవీలు జరిగాయి.

దేశంలో 709 యాక్టివ్ క్యూఆర్ కోడ్స్

ఇక దేశంలో క్యూఆర్ కోడ్స్ వినియోగం కూడా పెరిగింది. వరల్డ్ లైన్ ఇండియా రిపోర్ట్ ప్రకారం.. దేశంలో 709 మిలియన్ల యాక్టివ్ యూపీఐ క్యూఆర్ కోడ్స్ ఉన్నాయి. రూ.5 వస్తువు కొన్నా క్యూఆర్ కోడ్ పేమెంట్స్ చేస్తున్నారు. కిరాణాషాపులు, మందుల దుకాణాలు, రవాణా కేంద్రాలు, గ్రామీణ కేంద్రాల్లో స్కాన్ అండే పే ను వాడుతున్నారు. భారత్ డిజిటల్ పవర్ హౌస్ గా మారడంలో ఈ గణాంకాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి.

## కొత్త సంవత్సరంలో బిగ్ షాక్.. రూ. 111 పెరిగిన సిలిండర్ ధర

గత కొద్ది నెలలుగా స్థిరంగా ఉంటున్న గ్యాస్ సిలిండర్ ధరలను ఆయిల్ కంపెనీలు భారీగా పెంచాయి. నూతన సంవత్సర వేళ వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు పెంచుతూ చమురు మార్కెటింగ్ కంపెనీలు నిర?యం తీసుకున్నాయి. జనవరి 1 అమల్లోకి వచ్చేలా 19 కిలోల కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధరను రూ. 111 పెంచాయి. ఈ పెంపుతో దేశ రాజధాని ఢిల్లీలో 19 కిలోల కమర్షియల్ సిలిండర్ ధర రూ. 1691.50 కి చేరుకుంది. అలాగే రాష్ట్ర రాజధాన హైదరాబాద్ నిన్నటి వరకు 1595.50కి లభించగ.. పెరిగిన ధరతో నేటి నుంచి రూ. 1706. 50 లకు ధరకు అందుబాటులో ఉంది.

కేవలం కమర్షియల్ సిలిండర్లనే కాకుండా, 5 కిలోల ఎఫ్‌టిఎల్ సిలిండర్ల ధరను కూడా రూ. 27 పెంచుతున్నట్లు కంపెనీలు ప్రకటించాయి. ఇదిలా ఉంటే కొత్త సంవత్సరం వేల దేశంలోని సామాన్య ప్రజలకు ఊరటనిస్తూ 14.2 కిలోల గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ల ధరల్లో మాత్రం ఆయిల్ కంపెనీలు ఎటువంటి మార్పు చేయలేదు. కాగా నూతన సంవత్సర ప్రారంభంలోనే వాణిజ్య సిలిండర్ ధరలు పెరగడం హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులపై అదనపు భారం పడింది.

## తాళం వేసిన అధికారి ఇంటి నుంచి 75 లక్షల నగదు రికవరీ

ఒడిశా లో అదనపు రెవన్యూ అధికారి జితేంద్ర కుమార్ పండాకు చెందిన అత్త ఇంట్లో నుంచి విజిలెన్స్ అధికారులు 75 లక్షల నగదు రికవరీ చేశారు. కటక్ జిల్లాలోని బరాంగ్‌లో ఈ ఘటన జరిగింది. తాళం వేసిన ఇంటిని అధికారులు సోదాలు చేశారు. అ అధికారి నుంచి మొత్తం 82 లక్షల నగదుతో పాటు బంగారం, స్థిరాస్తులను సీజ్ చేశారు. రెవన్యూ అధికారి పండా ఇంట్లోనే అతని అత్త ఉంటోంది. ఇంటి నుంచి రికవరీ చేసిన డబ్బును ఇంకా లెక్కిస్తున్నట్లు అధికారులు చెప్పారు. విజిలెన్స్ సోదాల్లో ఆ అధికారి అనేక స్థిరాస్తులు ఉన్నట్లు తేలింది. భువనేశ్వర్‌లోనే మూడు ట్రిపుల్ స్టోరీ బిల్డింగ్‌లు, రెండు బీహెచ్‌కే ఫ్లాట్ ఉన్నది. ఖోర్ధా జిల్లాలో డబుల్ స్టోరీ బిల్డింగ్ ఉన్నది. నాలుగు ఖరీదైన ప్లాట్లు ఉన్నాయి. భువనేశ్వర్‌లోని చాలా సంపన్నమైన ప్రాంతంలో ఆ ప్లాట్లు ఉన్నాయి. మరో లొకేషన్ నుంచి 7 లక్షల నగదు, వంద గ్రాముల బంగారాన్ని సీజ్ చేశారు. ఎస్బీఐ బ్యాంకుకు చెందిన లాకర్ వివరాలను సేకరిస్తున్నారు.

## అణుశక్తి కేంద్రాల సమాచారాన్ని పంచుకున్న ఇండియా, పాకిస్థాన్

భారత్, పాకిస్థాన్ దేశాలు అణుశక్తి కేంద్రాల సమాచారాన్ని పంచుకున్నాయి. అణు కేంద్రాల జాబితాను రెండు దేశాలు గురురువారం ఇచ్చి పుచ్చుకున్నాయి. అటామిక్ కేంద్రాలపై దాడి చేయరాదు అన్న ఉద్దేశంతో ఆ స్థావరాల వివరాలను రెండు దేశాలు పరస్పరం పంచుకున్నాయి. సుమారు మూడు దశాబ్ధాల నుంచి ఈ ప్రక్రియ కొనసాగుతున్నది. పెహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సింధూర్ తర్వాత రెండు దేశాల మధ్య సరైన సంబంధాలు లేవు. అయినా కానీ రెండు దేశాలు పూర్తి స్థాయిలో అణు కేంద్రాల సమాచారాన్ని అందజేసుకున్నాయి. న్యూక్లియర్ కేంద్రాలపై దాడిని నిలువరించే క్రమంలో సమాచారాన్ని షేర్ చేసుకున్నట్లు విదేశాంగ శాఖ కార్యాలయం పేర్కొన్నది. దౌత్యపరమైన రీతిలోనే ఈ జాబితా మార్పిడి జరిగినట్లు తెలిసింది. అణుశక్తి కేంద్రాల సమాచారాన్ని పంచుకునేందుకు 1988 డిసెంబర్ 31వ తేదీన ఒప్పందం కుదిరింది. అయితే 1991 జనవరిలో ఆ ఒప్పందం అమలు జరిగింది. ప్రతి సంవత్సరం జనవరి ఒకటో తేదీన ఆ సమాచారాన్ని పంచుకుంటారు. అణు కేంద్రాల జాబితాను పంచుకోవడం ఇది 35వసారి అవుతుంది. 1992 జనవరి ఒకటో తేదీన తొలిసారి సమాచారాన్ని షేర్ చేసుకున్నారు.

## ఫిబ్రవరి 1 నుంచి భారీగా పెరగనున్న సిగరెట్, పాన్ మసాలా ధరలు

కొత్త ఏడాదిలో సిగరెట్, పాన్ మలాసా ప్రియులకు కేంద్రం షాకిచ్చింది. ఫిబ్రవరి 1 నుంచి వీటి ధరలు భారీగా పెరగనున్నాయి. సిగరెట్, పాన్ మసాలాపై 40 శాతం జీఎస్టీ, బీడీలపై 18 శాతం జీఎస్టీ వర్తిస్తుందని కేంద్రం నోటిఫికేషన్ విడుదల చేసింది. పాన్ మసాలాపై ఆరోగ్య, జాతీయ భద్రతా సెస్ పెంపుతో పాటు.. పొగాకు సంబంధిత ఉత్పత్తులకు అదనంగా ఎక్సైజ్ సుంకం విధించింది. ఇవి కూడా ఫిబ్రవరి1 నుంచి అమల్లోకి రానున్నది. తయారీ కేంద్రాల ఉత్పత్తి సామర్థ్యాన్ని బట్టి సెస్ చెల్లించవలసి ఉంటుందని కేంద్రం స్పష్టం చేసింది.

హెల్త్ సెక్యూరిటీ సే నేషనల్ సెక్యూరిటీ సెస్ బిల్లు 2025

పాన్ మసాలా తయారీపై ఆరోగ్య, జాతీయ భద్రతా సెస్, పొగాకు ఉత్పత్తులపై ఎక్సైజ్ డ్యూటీ విధించేలా పార్లమెంట్ రెండు బిల్లుల్నీ గత డిసెంబర్ నెలలో ఆమోదించింది. హెల్త్ సెక్యూరిటీ సే నేషనల్ సెక్యూరిటీ సెస్ బిల్లు 2025కు ఉభయ సభలు ఆమోదం తెలిపాయి. వీటి ద్వారా వచ్చే నిధులను ప్రజా ఆరోగ్యం కోసం, జాతీయ భద్రతా బలోపేతానికి ఖర్చు చేయనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు.

## తొలి వందే భారత్ స్లీపర్ ఈ రూట్‌లోనే.. ప్రకటించిన రైల్వే మంత్రి

రైలు ప్రయాణికులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎంతో ఆత ృతగా ఎదురుచూస్తున్న వందే భారత్ స్లీపర్ రైళ్లు త్వరలో పట్టాలెక్కనున్నట్లు ప్రకటించింది. తొలి రైలు గౌహతి–కోల్‌కతా మధ్య అందుబాటులోకి రానున్నట్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ గురువారం ప్రకటించారు. ఈ రైలు సేవలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

విలేకరు సమావేశంలో అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. 'వందే భారత్ స్లీపర్ రైలు టెస్ట్ డ్రైవ్ పూర్తైంది. త్వరలో ఈ రైళ్లు ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. తొలి రైలు గౌహతి–కోల్‌కతా మధ్య అందుబాటులోకి వస్తుంది. రాబోయే రోజుల్లో ఈ మార్గంలో వందే భారత్ స్లీపర్ రైలు సేవలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జెండా ఊపి ప్రారంభిస్తారు. వందే భారత్ స్లీపర్.. ప్రయాణికులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలు, మెరుగైన భద్రత, రాత్రిపూట సుదూర ప్రయాణాలకు ఆధునిక ప్రయాణ అనుభవాన్ని అందిస్తుంది' అని తెలిపారు. జనవరి 18–19 తేదీల్లో ఈ ప్రారంభోత్సవం ఉండొచ్చని ఈ సందరరేగా కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

వందేభారత్ స్లీపర్182 వేగం

భారతీయ రైల్వేశాఖ ప్రతిష్టాత్మకంగా వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఇప్పటికే దేశవ్యాప్తంగా పలు మార్గాల్లో ఈ రైళ్లు పరుగులు తీస్తున్నాయి. 2019లో ప్రారంభించిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు మంచి ఆదరణ లభిస్తున్నది. ఈ క్రమంలో రైల్వేశాఖ స్లీపర్ వర్షన్ అందుబాటులోకి తెచ్చింది. ఈ వందే భారత్ స్లీపర్ రైళ్లు మరికొన్ని రోజుల్లో పట్టాలెక్కించేందుకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగానే ఇప్పటికే ఈ రైలుకు ట్రయల్ రన్స్ చేపడుతున్నారు. రైలు వేగాన్ని పెంచేందుకు పలు పరీక్షలు నిర్వహిస్తున్నారు.

రాజస్థాన్ కోటా–నాగ్దా సెక్షన్ల మధ్య ట్రయల్స్ నిర్వహించారు. ఈ ట్రయల్స్ విజయవంతమైనట్లు రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఈ పరీక్షల్లో రైలు గరిష్టంగా గంటకు 182 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంది. ఈ హైస్పీడ్‌లో వాటర్ టెస్ట్ కూడా నిర్వహించారు. ఇందుకు సంబంధించిన వీడియోని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఎక్స్ వేదికగా షేర్ చేశారు. రైలు హైస్పీడ్‌తో దూసుకెళ్తున్నప్పటికీ నీళ్లతో నిండుగా ఉన్న గ్లాసులు మాత్రం తొణకకుండా స్థిరంగా ఉన్నట్టు వీడియోలో కనిపించింది. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది.

## న్యూఇయర్ వేళ రష్యాపై భారీ డ్రోన్ దాడి.. 24 మంది మృతి

శాంతి చర్చల వేళ రష్యా–ఉక్రెయిన్ మధ్య ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఇటీవల రష్యా అధ్యక్షుడు పుతిన్ నివాసంపై డ్రోన్ దాడులతో ప్రపంచమంతా కలవరపాటుకు గురైంది. తాజాగా న్యూఇయర్ వేడుకల వేళ మరోసారి రష్యాలో డ్రోన్ దాడులు తీవ్ర కలకలం రేపుతున్నాయి.

ఖేర్సన్ రీజియన్‌లోని నల్ల సముద్రం తీరంలో కేఫ్ అండ్ హోటల్‌పై మూడు డ్రోన్లు దాడులు జరిగాయి. ఈ ఘటనలో 24 మంది చనిపోగా.. పలువురు గాయపడ్డారు. ప్రజలంతా నూతన సంవత్సర వేడుకల్లో ఉండగా ఈ దాడి జరిగినట్లుగా ఖేర్సన్ గవర్నర్ వ్లాదిమిర్ సాల్డో వెల్లడించారు. సుమారు 50 మంది గాయపడ్డారని చెప్పారు.

## మున్సిపల్ ఎన్నికల్లో వింత ఘటన.. ప్రత్యర్థి ఫారాలు చింపేసి ఏం చేశాడంటే..!

మహారాష్ట్రలో ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల సందడి సాగుతోంది. ముంబై, పూణె లాంటి మహా నగరాలతో పాటు పలు మున్సిపల్ నగరాల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. ఆయా పార్టీలకు చెందిన వ్యక్తులు నామినేషన్లు దాఖలు చేశారు. ఈ సందరరేగా ఒక వింతైన సంఘటన చోటుచేసుకుంది.

పూణె నగరంలోని 34వ వార్డు స్థానానికి ఇద్దరు అభ్యర్థులు ఉద్ధవ్ కాంబ్లీ, మచ్చీంద్ర ధవాలే నామినేషన్ పత్రాలు ఇచ్చారు. ధంకవాడి సహకర్‌నగర్ వార్డు కార్యాలయంలో బుధవారం నామినేషన్లు వేశారు. అయితే నామినేషన్ సందర్భంగా ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో కాంబ్లీ అనే వ్యక్తి ధవాలే నామినేషన్ పత్రాలు లాక్కొని చించేసి నమిలేశాడు. దీంతో ధవాలే అవాక్కయ్యాడు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కాంబ్లీపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జనవరి 15న మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల ఫలితాలు మాత్రం జనవరి 16న విడుదల కానున్నాయి. ప్రధాన పార్టీల మధ్య ఫైటింగ్ నడుస్తోంది. నువ్వానేనా? అన్నట్టుగా ఫైటింగ్ సాగుతోంది. ఇప్పటికే స్థానిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి గెలిచి మంచి జోష్ మీద ఉంది.

## ముగ్గురు చిన్నారులను హత్య చేసి ఆత్మహత్య చేసుకున్న తండ్రి..!

నంద్యాల జిల్లాలోని ఉయ్యాలవాడ మండలం తొడుములదీన్నే గ్రామంలో హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. మద్యం మత్తులో తండ్రే తన ముగ్గురు చిన్నారులను హత్య చేసి అనంతరం ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ దారుణ ఘటన గ్రామాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది. స్థానికుల సమాచారం ప్రకారం వేములపాటి సురేంద్ర (34) అనే వ్యక్తి కుటుంబ కలహాల నేపథ్యంలో ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు తెలుస్తోంది. మద్యం మత్తులో ఉన్న సమయంలో తన పిల్లలపై దాడి చేసి హత్య చేసిన అనంతరం సురేంద్ర ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు.

ఈ ఘటనలో తండ్రి చేతిలో ప్రాణాలు కోల్పోయిన చిన్నారులు సిగిన్నారుకు కావ్య (7), ధ్యానేశ్వరి (4), సూర్య గగన్ (2)గా గుర్తించారు. ఒక్కసారిగా ముగ్గురు పిల్లలు మ ృతి చెందడంతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. ఇక పిల్లల తల్లి 8 నెలల క్రితమే మరణించినట్లు సమాచారం. ఈ ఘటన విషయం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలన చేపట్టారు. మ ృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేశారు. కుటుంబ కలహాలే ఈ ఘటనకు కారణమై ఉండొచ్చని స్థానికులు చెబుతుండగా, పూర్తి వివరాలు దర్యాప్తులో వెల్లడవుతాయని పోలీసులు తెలిపారు. ఈ విషాద ఘటనతో గ్రామ ప్రజలు దిగ్రారేతికి గురయ్యారు. చిన్నారుల మ ృతి ప్రతి ఒక్కరిని కలచివేసిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## తాగునీటిలో కలిసిన డ్రైనేజీ నీరు.. ఏడుగురు మృతి
### 100 మందికిపైగా ఆస్పత్రిపాలు, ఇద్దరు అధికారులపై వేటు

మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నగరంలో కలుషిత నీరు పెను విషాదాన్ని నింపింది. భగీరథ్‌పురా ప్రాంతంలో మున్సిపల్ నీటిని తాగిన సుమారు 7 మంది ప్రాణాలు కోల్పోవడం తీవ్ర దుమారం రేపుతోంది. ఆ నీటిని తాగిన మరో 100 మందికి పైగా అస్వస్థతకు గురై ఆస్పత్రి పాలయ్యారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు. అయితే దేశంలోనే అత్యంత స్వఛమైన నగరంగా పేరొందిన ఇండోర్ నగరంలో ఈ ఘటన చోటుచేసుకోవడం తీవ్ర కలకలం రేపుతోంది.

భగీరథ్‌పురా ప్రాంతంలో గత కొన్ని రోజులుగా సరఫరా అవుతున్న మున్సిపల్ నీటిని తాగిన స్థానికులు.. వాంతులు, విరేచనాలు, తీవ్రమైన డీహైడ్రేషన్‌కు గురయ్యారు. తాజా నివేదికల ప్రకారం.. ఈ ఘటనలో ఇప్పటివరకు ఏడుగురు మరణించినట్లు తెలుస్తోంది. 116 మందికి పైగా వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మెయిన్ నీటి సరఫరా పైప్‌లైన్ పైన ఒక మరుగుదొడ్డి నిర్మించారని.. ఆ పైప్‌లైన్ లీకేజీ వల్ల అక్కడ ఉన్న డ్రైనేజీ నీరు తాగునీటిలో కలిసిపోయిందని ప్రాథమిక విచారణలో అధికారులు తేల్చారు.

అయితే డిసెంబర్ 25వ తేదీ నుంచి సరఫరా అవుతున్న నీరు తీవ్ర దుర్వాసన వస్తోందని స్థానికులు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనపై మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మ ృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలకు ఆదేశించారు.

ఇందులో భాగంగా జోనల్ ఆఫీసర్ సాలిగ్రామ్ సితోలే.. అసిస్టెంట్ ఇంజనీర్ యోగేష్ జోషిలను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. సబ్ ఇంజనీర్ శుభమ్ శ్రీవాస్తవను విధుల్లోంచి తొలగిస్తూ సంచలన ఆదేశాలు జారీ చేశారు. ఈ ఉదంతంపై విచారణకు ఒక ఉన్నత స్థాయి కమిటీని కూడా ఏర్పాటు చేశారు.

ఈ ఘటనపై మధ్యప్రదేశ్‌లోని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించింది. ఇండోర్ మేయర్ పుష్యమిత్ర భార్గవ, మున్సిపల్ కమిషనర్‌పై నేరపూరిత నరహత్య కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేసింది. ప్రజల ఫిర్యాదులను పట్టించుకోకుండా మోహన్ యాదవ్ ప్రభుత్వం నూతన సంవత్సర వేడుకల్లో మునిగిపోయిందని తీవ్రంగా మండిపడింది.

## కూలీల సమస్యకు పరిష్కారం

మొదటి పేజీ తరువాయి

ఈ నిధులలో కేంద్ర ప్రభుత్వం 60 శాతం వాటాను భరిస్తుండగా.. మిగిలిన 40 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చుతోంది. ప్రాథమిక అంచనాల ప్రకారం.. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారిలో 1.31 లక్షల మంది అర్హులైన రైతులను ఎంపిక చేశారు. వీరికి వివిధ రకాల వ్యవసాయ పనిముట్లను రాయితీపై అందజేస్తారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన మహిళా రైతులకు గరిష్టంగా 50 శాతం వరకు రాయితీ లభిస్తుంది. ఇతర వర్గాల రైతులకు 40 శాతం మేర రాయితీని ప్రభుత్వం కల్పిస్తోంది.

గతంలో ప్రభుత్వం స్వయంగా యంత్రాలను కొనుగోలు చేసి పంపిణీ చేసేది. కానీ ఇప్పుడు పారదర్శకత కోసం విధానాన్ని మార్చింది. ప్రభుత్వం 16 ప్రముఖ యంత్ర తయారీ కంపెనీలను ఎంపిక చేసి (ఎం ప్యానెల్) జాబితాలో చేర్చింది. రైతులు తమకు నచ్చిన కంపెనీ నుండి నేరుగా పనిముట్లను కొనుగోలు చేయవచ్చు. రైతు వాటా మినహాయించిజజ ప్రభుత్వం అందించే రాయితీ నేరుగా ఆయా కంపెనీల ఖాతాలకు చేరుతుంది.

పంపిణీ చేసిన యంత్రాలు దుర్వినియోగం కాకుండా ఉండేందుకు వ్యవసాయ శాఖ కఠిన నిబంధనలను అమలు చేస్తోంది. లక్ష రూపాయల కంటే ఎక్కువ విలువ కలిగిన యంత్రాలకు జియో ట్యాగింగ్ సౌకర్యాన్ని కల్పిస్తారు. అలాగే ఇతర చిన్నపాటి పరికరాలకు ఏఐ (కృత్రిమ మేధ) ఆధారిత టెలిమాటిక్స్ కిట్‌లను అమర్చుతారు. దీనివల్ల ఆ యంత్రం ఎక్కడ ఉంది.. ఎన్ని గంటల పాటు పొలంలో పని చేసింది అనే వివరాలను అధికారులు ఐదేళ్ల పాటు నిరంతరం పర్యవేక్షించవచ్చు.

రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 5.50 లక్షల మంది రైతులు ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవడం విశేషం. రబీ సీజన్ ప్రారంభంలోనే ఈ యంత్రాలు అందుబాటులోకి వస్తే.. ఇతర రాష్ట్రాల నుండి కూలీలను రప్పించాల్సిన అవసరం ఉండదని రైతులు భావిస్తున్నారు. ఎనిమిది ఏళ్ల విరామం తర్వాత ఈ పథకం పునరుద్ధరణ జరగడంతో గ్రామాల్లో యువత కూడా వ్యవసాయం వైపు మొగ్గు చూపుతున్నారు.

ఐదెకరాల లోపు భూమి ఉన్న చిన్న, సన్నకారు రైతులు ఈ పథకానికి ప్రధానంగా అర్హులు. ట్రాక్టర్లతో నడిచే రోటోవేటర్లు, కోత యంత్రాలు, పిచికారీ యంత్రాలు, కలుపు తీసే పరికరాలు వంటి 15 రకాల పనిముట్లు ఇందులో ఉన్నాయి. లబ్ధిదారుల ఎంపిక కోసం మండల, జిల్లా స్థాయిలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. రాజకీయ జోక్యం లేకుండా కేవలం అర్హత ఆధారంగానే ఎంపిక ప్రక్రియ జరుగుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## రైతులకు యూరియా కష్టాలు.. మంత్రి తుమ్మల కీలక ప్రకటన


మొదటి పేజీ తరువాయి




ఒక ప్రైవేటు దుకాణానికి యూరియా లోడ్ వచ్చిందన్న సమాచారంతో.. తెల్లవారుజామునే రైతులు ఎముకలు కొరికే చలిని సైతం లెక్కచేయకుండా బారులు తీరారు. కొణిజర్లతో పాటు మల్లుపల్లి, తుమ్మలపల్లి, బస్వాపురం వంటి పరిసర గ్రామాల నుంచి వందలాది మంది రైతులు, మహిళలు తరలిరావడంతో అక్కడ తీవ్ర గందరగోళం ఏర్పడింది.

పరిస్థితి అదుపు తప్పడంతో పోలీసులు రంగప్రవేశం చేయాల్సి వచ్చింది. సీఐ వెంకటప్రసాద్, ఎస్సై సూరజ్ ఆధ్వర్యంలో అధికారులు రైతులకు కూపన్లు పంపిణీ చేసి, నిల్వ ఉన్న బస్తాలను క్రమపద్ధతిలో అందజేశారు. ప్రభుత్వం వద్ద నిల్వలు ఉన్నా.. రైతులకు సకాలంలో అందకపోవడానికి పంపిణీ వ్యవస్థలో లోపాలే కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. అధికారులు పర్యవేక్షణ పెంచాలని, బ్లాక్ మార్కెట్ కు తరలకుండా చూడాలని రైతులు కోరుతున్నారు. ప్రస్తుతం పంటలకు యూరియా వేయాల్సిన కీలక సమయం కావడంతో, ప్రభుత్వం కేవలం లెక్కలకే పరిమితం కాకుండా ప్రతి మండల కేంద్రంలో తగినంత నిల్వలు ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. లేనిపక్షంలో సామాన్య రైతులు మరింత ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉంది.

## సిద్దిపేట జిల్లాలో యువతి దారుణ హత్య



సిద్దిపేట జిల్లాలో ఓ యువతి దారుణ హత్యకు గురైంది. అనారోగ్య కారణాలతో హెల్త్ చెకప్ కోసం హైదరాబాద్ వెళు న్నానని చెప్పి ఇంటి నుంచి బయలుదేరింది. అంతలోనే హత్యకు గురైది. ఈ ఘటన సిద్దిపేట జిల్లా వర్గల్ మండల పరిధిలోని నాచారం గ్రామంలో కలకలం రేపింది. గజ్వేల్ రూరల్ సీఐ మహేంధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామానికి చెందిన జోడు నర్సింహులు కుమార్తె మంతూర్ కల్పన (26) కు ఆరేళ్ల క్రితం కన్యారం గ్రామాణికి చెందిన గణేష్ తో వివాహం జరిగింది. గత ఆరు నెలలుగా భర్తతో గొడవలు జరుగుతుండటంతో ఆమె ఇస్లాంపూర్ లోని తల్లి ఇంటివద్దనే ఉంటున్నారు. ఈ క్రమంలో డిసెంబర్ 30వ తేదీ సాయంత్రం హెల్త్ చెకప్ కోసం హైదరాబాద్ వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్ళింది. అయితే డిసెంబర్ 31 అర్ధరాత్రి సమయంలో ఎవ్వరో గుర్తు తెలియని వ్యక్తులు ఆమె మెడకు వైర్ గట్టిగా బిగించి హత్య చేసి.. మృతదేహాన్ని నాచారం గ్రామ శివారులో పడేశారు. మ ృతురాలు తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు హత్య కేసుగా నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్టు సీఐ మహేందర్ రెడ్డి తెలిపారు.

## యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ ఈవో వెంకట్రావ్ రాజీనామా



ఇది కద నిజం,యాదగిరిగుట్ట: యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానాల కార్యనిర్వాహక అధికారి (ఈవో) వెంకట్రావ్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన తన రాజీనామా పత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా వెంకట్రావ్ మాట్లాడుతూ, ఈ నెల 31న యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించామని తెలిపారు. తిరుమల దేవస్థానం తరహాలో అధ్యయనోత్సవాలను కూడా భక్తుల సహకారంతో విజయవంతంగా నిర్వహించామని పేర్కొన్నారు. వ్యక్తిగత కారణాలు మరియు ఆరోగ్య సమస్యల నేపథ్యంలోనే తన పదవికి రాజీనామా చేసినట్లు వెంకట్రావ్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అధికారిక అనుమతి లభించిన అనంతరం తాను విధుల నుంచి వైదొలుగుతున్నట్లు వెల్లడించారు. త్వరలోనే నూతన ఈవో నియామకం జరుగుతుందని, నూతన అధికారి ఆధ్వర్యంలో యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం మరింత అభివ ృద్ధి చెందాలని భగవంతుని ఆశీస్సులు కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

## నూతన సంవత్సర సందర్భంగా యాదగిరిగుట్టలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు



ఇది కద నిజం,యాదాద్రి భువనగిరి జిల్లా: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఘన స్వాగతం పలికారు. ఆలయానికి చేరుకున్న మంత్రిని ఆలయ అర్చకులు సంప్రదాయ పద్ధతుల్లో స్వాగతం పలికారు. అనంతరం గరాలేయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత నూతన ఆలయంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందరరేగా ఆలయ అధికారులు స్వామివారి ప్రసాదంతో పాటు శ్రీ లక్ష్మీనరసింహస్వామి చిత్రపటాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అందజేశారు. స్వామివారి దర్శనం అనంతరం మంత్రి మాట్లాడుతూ, నూతన సంవత్సరంలో తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.

## అనాథ పిల్లలతో ఆనందాలు పంచుకున్న మంగళహట్ సీఐ



ఇది కద నిజం,హైదరాబాద్: నూతన సంవత్సరం--2026 సందరరేగా మంగళహట్ పోలీస్ స్టేషన్ సీఐ మహేష్ మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి జగన్నాథ్ మఠ్ సమీపంలో ఉన్న అనాథాశ్రమాన్ని సందర్శించిన ఆయన, అక్కడి చిన్నారులతో కలిసి కొత్త సంవత్సరాన్ని ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందరరేగా అనాథాశ్రమంలో ఉన్న పిల్లలకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసి నూతన సంవత్సరానికి మధుర ఆరంభం కల్పించారు. ఎలాంటి కష్టసమయంలోనైనా హైదరాబాద్ సిటీ పోలీసులు తమతో పాటు ఉంటారని భరోసా ఇవ్వడంతో చిన్నారుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. సీఐ మహేష్ మాట్లాడుతూ, సమాజంలోని ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో జీవించాలని, ముఖ్యంగా అనాథ పిల్లలకు అండగా నిలవడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, అనాథాశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.


## వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వర్ణగిరి దివ్యక్షేత్రంలో కోవా లక్ష్మణ్ కుటుంబ సమేతంగా దర్శనం



ఇది కద నిజం,సికింద్రాబాద్: వైకుంఠ ఏకాదశి మహా పర్వదినాన్ని పురస్కరించుకొని స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌చార్జ్, భారతీయ జనతా పార్టీ మాజీ పార్లమెంటు సభ్యులు కోవా లక్ష్మణ్ ఈ రోజు ఉదయం కుటుంబ సమేతంగా ఉత్తర ద్వారం ద్వారా శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన కోవా లక్ష్మణ్‌కు ముందుగా స్వామివారి పాదాల వద్ద ఆలయ వ్యవస్థాపకులు మానేపల్లి రామారావు, మానేపల్లి మురళీకృష్ణ, మానేపల్లి గోపికృష్ణలు ప్రత్యేకంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించగా, వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆలయ వ్యవస్థాపకులు స్వామివారి చిత్రపటంతో పాటు లడ్డూ ప్రసాదాన్ని కోవా లక్ష్మణ్ దంపతులకు అందజేశారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా స్వామివారి దర్శనం చేసుకోవడం ఎంతో అదృష్టమని కోవా లక్ష్మణ్ పేర్కొంటూ, ప్రజలందరికీ శాంతి, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్





ఇది కద నిజం,హైదరాబాద్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. గురువారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలోని ముఖ్యమంత్రి ఛాంబర్‌లో కలెక్టర్ హనుమంత రావు ముఖ్యమంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుపై సంక్షిప్తంగా చర్చ జరిగినట్లు సమాచారం. అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను, అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావును కూడా మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా నూతన సంవత్సరంలో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# GHMC ఎన్నికల బరిలో యునైటెడ్ పీపుల్స్ పార్టీ

- UPP GHMC ఎన్నికల్లో పోటీకి సిద్ధం: సర్దార్ భగీందర్ సింగ్
- పార్టీ సభ్యులు ఎన్నికల్లో పాల్గొనాలని పిలుపు
- ప్రజలు కాంగ్రేస్ పాలనతో విసిగిపోయారు
- హైదరాబాద్‌లో మంచి పాలన, అభివృద్ధి, పారదర్శకత ప్రధాన లక్ష్యం
- UPP నాయకులు, కార్యకర్తలు ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలి

ఇది కద నిజం,హైదరాబాద్: యునైటెడ్ పీపుల్స్ పార్టీ (UPP) అధికారికంగా వచ్చే గ్రేటర్ హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ ( GHMC) ఎన్నికల్లో పోటీ చేయనుందని పార్టీ అధ్యక్షుడు సర్దార్ భగీందర్ సింగ్ ప్రటించారు. ఈమేరకు అయన పార్టీ సభ్యులను ఎన్నికల ప్రక్రియలో సక్రియంగా పాల్గొనాలని సూచించారు. ఈ సందర్భంగా సర్దార్ భగీందర్ సింగ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు గత పాలకులు,ప్రస్తుత పాలకుల తీరుతో విసిగిపోయి ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ప్రజలు మేలు జరుజుతుందని అందరు ఆశించారు కానీ వీరి పరిపాలన కూడా గత ప్రభువ్యం లాగే ఉందని అయన మండిపడ్డారు. ప్రజలను సంక్షేమ పథకాల పేరుతో నట్టేట ముంచుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన రెండు సంవత్సరాలు అయినా తెలంగాణ ప్రజలకు ఎలాంటి లాభం చేకూరలేదని అయన అన్నారు. ప్రజలు ఇప్పుడు మా పార్టీ వైపు చూస్తున్నారని అయన అన్నారు. హైదరాబాద్‌లో మంచి పాలన, పరిష్కారాత్మక పట్టణ అభివృద్ధి, పారదర్శక పరిపాలనపై దృష్టి పెట్టామన్నారు. ప్రాంతాల అభివృద్ధి, స్థానిక సమస్యలు పరిష్కరించడం, ప్రాథమిక సౌకర్యాలను మెరుగుపరచడం, మునిసిపల్ సేవలను సమర్థవంతంగా అందించడం మా ప్రధాన లక్ష్యం అని అయన అన్నారు.” పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల దగ్గరకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని, వాటిని పరిష్కరించడానికి కృషి చేయాలని సర్దార్ భగీందర్ సింగ్ పిలుపునించారు. UPP,GHMCలో బాధ్యతాయుత నాయకత్వాన్ని తీసుకు వచ్చి, నగర అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు ప్రయత్నించనుందని ఈ సందర్భంగా సర్దార్ భగీందర్ సింగ్ తెలిపారు.



## వైద్య సేవలు విస్తరించాలి : పద్మారావు గౌడ్





ఇది కద నిజం,సికింద్రాబాద్ : చిలకలగుడా లోని మస్జీద్ సమీపంలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదల వైద్యానికి ప్రాముఖ్యతను కల్పించాల్సి ఉందని, స్వచ్ఛంద సంస్థలు సహకరించాల్సి ఉందని సూచించారు. నిర్వాహక సంస్థ ప్రతినిథులు అబ్దుల్ మతీన్ ఖాన్, నయీం ఉర్ రెహ్మాన్, మైనారిటీ నేత జహంగీర్ తదితరులు పాల్గొన్నారు. వెల్నెస్ ఆసుపత్రి వైద్యులు పాల్గొన్న ఈ శిబిరంలో వివిధ ప్రాంతాలకు చెందిన పౌరులకు ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించారు.

## కేఎస్ఆర్ గౌడకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జేఎస్టీయూసీ రాష్ట్ర నాయకుడు ఇంజ గణేష్



ఇది కద నిజం,హైదరాబాద్: జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడను జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ రాష్ట్ర నాయకుడు ఇంజ గణేష్ గురువారం కలిసి సాల్ కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేఎస్ఆర్ గౌడ మాట్లాడుతూ జై స్వరాజ్ పార్టీ ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో శరవేగంగా విస్తరిస్తోందని, పార్టీలో ఉన్న వారందరూ మరింత కష్టపడి పని చేయాలని, రానున్న రోజులు తమవే అని ఆయన గణేష్ తో అన్నారు. పార్టీ కోసం పని చేసే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆయన తెలిపారు. త్వరలో జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ రాష్ట్ర నూతన కమిటీని ఏర్పాటు చేసుకుందామని, ఎవరు ఎంత ఎదగాలనుకుంటే అంత ఎదగడానికి జై స్వరాజ్ పార్టీ ప్రోత్సహిస్తుందని కేఎస్ఆర్ గౌడ అన్నారు. పార్టీ విస్తరణ కోసం త్వరలో తాను కార్యక్రమాల రూపకల్పన చేస్తానని గణేష్ ఈ సందర్భంగా తెలిపారు.

# రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా హారర్ కామెడీ మూవీ "రుక్మిణి" ఫస్ట్ లుక్ పోస్టర్ లాంచ్




ఇది కద నిజం, డెస్క్: నిరంజన్, గ్రీష్మ నేత్రికా , ప్రియాంక, దీప్తి శ్రీరంగం హీరో హీరోయిన్స్ గా జి సినిమా బ్యానర్ పై నేలబల్లి సుబ్రహ్మణ్యం రెడ్డి, కట్టా గంగాధర రావు నిర్మిస్తున్న సినిమా "రుక్మిణి". ఈ చిత్రానికి శ్రీమతి నేలబల్లి కుమారి సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. సరికొత్త హారర్ కామెడీ కథతో దర్శకుడు సింహాచలం గుడుపూరి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ రోజు న్యూ ఇయర్ డే సందర్భంగా నటకిరీటి రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా "రుక్మిణి" మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ లాంఛ్ చేశారు.

అనంతరం నటకిరీటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ – గంగాధర్ నాతో ఎన్నో ఏళ్లు పనిచేశాడు. ఎదురింటి మొగుడు పక్కింటి పెళ్లాం వంటి ఎన్నో హిట్ మూవీస్ కు మాతో వర్క్ చేశాడు. నాకు మంచి స్నేహితుడైన ఆయన నిర్మాతగా "రుక్మిణి" సినిమా చేయడం హ్యాపీగా ఉంది. అప్పుడైనా ఇప్పుడైనా చిన్న సినిమా ఆదరణ పొందినప్పుడే ఇండస్ట్రీ పచ్చగా ఉంటుంది. చిన్న చిత్రాలు సక్సెస్ కావాలని కోరుకునే నటుడిని నేను. ఈ సినిమాలో నిరంజన్ హీరోగా నటిస్తున్నాడు. ఈ "రుక్మిణి" సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటూ టీమ్ అందరికీ నా బెస్ట్ విశెస్ అందిస్తున్నా అన్నారు.

హీరో నిరంజన్ మాట్లాడుతూ – మా "రుక్మిణి" మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ లాంఛ్ చేసిన నటకిరీటి రాజేంద్రప్రసాద్ గారికి థ్యాంక్స్. మా యంగ్ టీమ్ అంతా కలిసి ఒక మంచి మూవీ చేస్తున్నాం. హారర్ కామెడీ జానర్ లో సకుటుంబంగా ప్రేక్షకులంతా కలిసి చూసేలా "రుక్మిణి" సినిమా ఉంటుంది. సంక్రాంతికి టీజర్ తో మీ ముందుకు వస్తాం. మా టీమ్ కు మీ సపోర్ట్ ఉండాలని కోరుకుంటున్నాం అన్నారు.

హీరోయిన్ గ్రీష్మ నేత్రికా మాట్లాడుతూ – మల్లీశ్వరి మూవీలో చైల్డ్ ఆర్టిస్ట్ గా నన్ను మీరంతా ఆదరించారు. ఇప్పుడు "రుక్మిణి" సినిమాతో హీరోయిన్ గా మీ ముందుకు వస్తున్నాను. మా మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ రాజేంద్రప్రసాద్ గారు లాంఛ్ చేయడం హ్యాపీగా ఉంది. ఈ సినిమా షూటింగ్ ను మేము ఎంత ఎంజాయ్ చేస్తూ చేశామో, మీరు సినిమా చూస్తున్నప్పుడు అంతే ఎంజాయ్ చేస్తారు అన్నారు.

నటుడు విఖ్యాత్ మాట్లాడుతూ – మా "రుక్మిణి" సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ మీ అందరికీ నచ్చిందని నమ్ముతున్నాం. ఈ సినిమాలో నేను ఒక కీ రోల్ ప్లే చేశాను. ఈ సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన మా ప్రొడ్యూసర్స్, డైరెక్టర్స్ కు థ్యాంక్స్. సంక్రాంతికి "రుక్మిణి" టీజర్ ను మీ ముందుకు తీసుకొస్తాం అన్నారు.

నటుడు జయంత్ మాట్లాడుతూ – "రుక్మిణి" సినిమాలో నేనొక మంచి క్యారెక్టర్ లో నటించాను. ఈ సినిమా ప్రేక్షకులందరికీ నచ్చే అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ తో రూపొందుతోంది అన్నారు.

నిర్మాత కట్టా గంగాధర్ రావు మాట్లాడుతూ – ప్రేక్షకులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. "రుక్మిణి" సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ ను నటకిరీటి రాజేంద్రప్రసాద్ గారితో రిలీజ్ చేయించుకోవడం హ్యాపీగా ఉంది. ఆయనతో నాకు 30 ఏళ్ల అనుబంధం ఉంది. ఆయన మూవీస్ కు నేను వర్క్ చేశాను. మంచి కంటెంట్, కొత్త కాన్సెప్ట్ తో వస్తున్న "రుక్మిణి" సినిమాను మీరంతా సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నా అన్నారు.

డైరెక్టర్ సింహాచలం గుడుపూరి మాట్లాడుతూ – సరికొత్త హారర్ కామెడీ కథతో "రుక్మిణి" సినిమాను రూపొందిస్తున్నాం. కామెడీ అంటే రాజేంద్రప్రసాద్ గారు గుర్తుకువస్తారు. ఆయన చేతుల మీదుగా మా "రుక్మిణి" సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ లాంఛ్ చేసుకోవడం హ్యాపీగా ఉంది. మీ అందరికీ న్యూ ఇయర్ విశెస్ చెబుతూ మా సినిమాను సపోర్ట్ చేస్తారని ఆశిస్తున్నాం అన్నారు.నటీనటులు – నిరంజన్, గ్రీష్మ నేత్రికా , ప్రియాంక, దీప్తి శ్రీరంగం, సింహ, విఖ్యాత్, జయంత్, తదితరులు. టెక్నికల్ టీమ్ ఎడిటర్ – శ్రీకృష్ణ అట్టలూరి, డీవోపీ – తరుణ్ రావుల,మ్యూజిక్ డైరెక్టర్ – సుభాష్ ఆనంద్,సమ్పరణ – శ్రీమతి నేలబల్లి కుమారి సమర్పించు, బ్యానర్ – G సినిమా, ప్రొడ్యూసర్స్ – నేలబల్లి సుబ్రమణ్యం రెడ్డి, కట్టా గంగాధర రావు, రచన, దర్శకత్వం – సింహాచలం గుడుపూరి పీఆర్ఓ – చందు రమేష్.

## దీక్ష విరమించిన జేసీ ప్రభాకర్ రెడ్డి



ఏపీ న్యూస్, 01 జనవరి (ఇది కద నిజం): టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే తాడిపత్రిలో ఒకరోజు దీక్షకు కూర్చున్న సంగతి తెలిసిందే. తాడిపత్రిలోని గాంధీ బొమ్మ సెంటర్‌లో జేసీ దీక్ష చేపట్టారు. నా ఒక్కరోజు దీక్ష ప్రజల కోసం అంటూ ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. కాగా దీక్షను విరమించిన అనంతరం ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. తాడిపత్రి ప్రజలను మమేకం చేయడానికే తాను దీక్ష చేశానని చెప్పారు.అన్ని మున్సిపాలిటీలు చెత్త ఎక్కడికి తరలించాలో తెలియక ఇబ్బంది పడుతున్నాయని కానీ తాడిపత్రిలో అలాంటి ఇబ్బందులు లేవన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లు చెత్త తరలించకపోవడం వల్ల ఇబ్బంది పడ్డామని చెప్పారు. తాడిపత్రి మున్సిపాలిటీ ఆస్తులు, ఖర్చులు, వాహనాల గురించి ప్రజలకు చెప్పాలనే ఉద్దేశంతోనే దీక్ష చేశానని అన్నారు. అంతే కాకుండా హ్యాపీ న్యూఇయర్ అంటే కొన్ని కట్టుబాట్లు చేసుకున్నప్పుడే హ్యాపీగా ఉంటామని చెప్పారు. తన ప్రవర్తన మార్చుకోవాలని ప్రజలు చెబితే మార్చుకుంటానని వ్యాఖ్యానించారు.

## ఏపీలో కూటమి ప్రభుత్వం విఫలం : వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి



ఏపీ న్యూస్, 01 జనవరి (ఇది కద నిజం): ఏపీలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ఆరోపించారు. బుధవారం వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె కూటమి ప్రభుత్వం వైఫల్యాలను వివరించారు. 2025లో కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం చెందిందని విమర్శించారు.చిన్నారులు, మహిళలు, యువతులపై దౌర్జన్యాలు పెరిగిపోయాయని మండిపడ్డారు. బెల్టు షాపులు, మద్యం దుకాణాలను విచ్చలవిడిగా నెలకొల్పి ప్రజల జీవితాలతో చెలగాటమాడాయని పేర్కొన్నారు. డీజీపీ విడుదల చేసిన వార్షిక నివేదికలో నేరాల సంఖ్య పెరిగిపోయాయని వెల్లడించడం ప్రభుత్వం, పోలీసు వ్యవస్థ పనితీరును తెలియజేస్తుందని వెల్లడించారు.గంజాయి, డ్రగ్స్ కేసులు, హత్యలు, లైంగిక దాడులు సైతం దారుణంగా పెరిగాయని వివరించారు. సామాన్య మహిళలే కాకుండా దేవతలకు అవమానం చేశారని మండిపడ్డారు. దుర్గమ్మ ఆలయానికి కరెంటు కట్ చేశారని ఆరోపించారు. మహిళా మంత్రులు అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నా గాని చంద్రబాబు పట్టించుకోవడం లేదని విమర్శించారు.

## దువ్వాడ మాధురి, అప్పన్న ఆడియో కేసులో బిగ్ ట్విస్ట్!



ఏపీ న్యూస్, 01 జనవరి (ఇది కద నిజం): దువ్వాడ మాధురి, అప్పన్న ఆడియో కేసులో బిగ్ ట్విస్ట్ ఎదురైంది. అప్పన్న కనిపించడం లేదంటూ ఆయన సతీమణి శ్రీకాకుళం ఎస్పీకి ఫిర్యాదు చేశారు. సోమవారం నుంచి తన భర్త కనిపించడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎవరో ఇద్దరు వచ్చి తన భర్త అప్పన్నను తీసుకెళ్లారని ఎస్పీకి చెప్పారు. ఎంక్వయిరీ కోసం తీసుకెళ్లారా? లేదా కిడ్నాప్ చేశారా? అనేది త్వరగా తేల్చాలని డిమాండ్ చేశారు. తన భర్తకు ప్రాణహాని ఉందని కన్నీరు మున్నీరయ్యారు. రాజకీయాలకు తాము బలైపోయామని అప్పన్న భార్య ఆవేదన వ్యక్తం చేశారు. ఏడాదిన్నర నుంచి సొంతూరు నిమ్మాడలో అడుగు పెట్టలేకపోతున్నామని ఎస్పీకి చెప్పారు.ఇటీవల దువ్వాడ శ్రీనివాస్ సన్నిహితురాలు మాధురి రిలీజ్ చేసిన ఓ ఆడియో రికార్డింగ్ పెద్ద సంచలనంగా మారిన విషయం తెలిసిందే. దువ్వాడ శ్రీనివాస్ అనుచరుడు అప్పన్నకు, మాధురికి మధ్య సంభాషణనే ఆ ఆడియో రికార్డింగ్. దువ్వాడ శ్రీనివాస్‌పై దాడికి ప్లాన్ చేసినట్లు, ఆయన ప్రాణాలకు ముప్పు ఉన్నట్లు అప్పన్న చెప్పారు. నరసన్నపేట లేదా నిమ్మాడ జంక్షన్ వద్ద దాడి జరిగే అవకాశం ఉందని మాధురితో అప్పన్న చూపినట్లు అందులో ఉంది.

## న్యూ ఇయర్ వేళ అత్యుత్సాహం.. జీప్‌తో సహా గల్లంతైన యువకుడు..!



ఏపీ న్యూస్, 01 జనవరి (ఇది కద నిజం): న్యూ ఇయర్ వేళ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంతర్వేదిలో విషాదం నెలకొంది. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ కోసం అంతర్వేది బీచ్ కి వెళ్ళిన ముగ్గురు యువకుల్లో ఓ యువకుడు జీప్ తో సహా గల్లంతయ్యాడు. కాకినాడ నుంచి వచ్చిన ముగ్గురు యువకులు అంతర్వేదిలో రూమ్ తీసుకున్నారు. న్యూ ఇయర్ వేళ రాత్రి పార్టీ సెలబ్రేట్ చేసుకున్నారు. అర్ధరాత్రి 11:30 గంటలకు రూమ్ లో ఒక యువకుడు ఉండగా.. మిగతా ఇద్దరు థార్ జీప్ లో సముద్రం ఒడ్డుకు వెళ్ళారు.అలా బీచ్ రోడ్లో జీప్ డ్రైవ్ చేస్తుండగా గట్టు దగ్గర మలుపును గమనించలేదు. దీంతో జీప్ గోదావరిలోకి దూసుకెళ్ళింది. అన్న చెల్లెలు గట్టు దగ్గర నదిలోకి జీప్ వెళ్తున్న విషయాన్ని గమనించిన వెంటనే జీప్ లో ఉన్న ఓ యువకుడు కిందకు దూకి ప్రాణాలు కాపాడుకున్నాడు. అయితే జీప్ ను డ్రైవ్ చేస్తున్న నిమ్మకాయల శ్రీధర్ రూమ్ లో ఉన్న స్నేహితుడికి ఫోన్ చేసి గోదావరిలోకి జీప్ వెళ్ళిపోతోంది కాపాడాలంటూ కోరాడు.దానితో ఆ రూమ్లో ఉన్న యువకుడు మరికొందరని తీసుకొని అక్కడికి వచ్చే సమయంలోకే ఈ జీపు కనిపించకుండగా పోయింది. ఈ సమాచారాన్ని పోలీసులకు అందించడంతో అంతర్వేద పోలీసుల అధికారులు అంతర్వేది అన్న చెల్లెల కట్టు వద్ద చేరుకొని అక్కడ తర్వాత జీపుని బయటకి తీసే ప్రయత్నాలు చేస్తున్నరు. మృతదేహాన్ని కూడా అక్కడ ఆ జీపుని బయటికి తీసి మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టార్టం నిమిత్తం కూడా పంపించనున్నారు. ఆ కుటుంబ సభ్యులకి ఈ విషయం తెలియడంతోటి ఆ కుటుంబ సభ్యులు కూడా అన్న చెల్లెల గట్టు వద్దకు చేరుకున్నారు.

## ఎస్బిఐ బ్యాంక్ దోపిడీ కేసు ఛేదన.. అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్.. రూ.5.50 కోట్ల విలువైన బంగారం స్వాధీనం




ఏపీ న్యూస్, 01 జనవరి (ఇది కద నిజం): శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం మండలం తూముకుంట పారిశ్రామిక వాడలో గత ఏడాది జూలై 27న జరిగిన ఎస్బిఐఈ కేసులో భాగంగా గత సంవత్సరం ఆగస్టులో హర్యానా రాష్ట్రానికి చెందిన అనిల్ పన్వర్ అనే దోపిడీ దొంగను పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి సుమారు రూ. 3.50 కోట్ల విలువ చేసే బంగారు నగలు, ఒక కారు, ఒక బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. దోపిడీకి గురైన మిగతా బంగారం కోసం మూడు ప్రత్యేక బృందాలతో పోలీసులు లోతైన దర్యాప్తు కొనసాగించారు. తాజాగా రాజస్థాన్‌కు చెందిన ఇష్ రార్ ఖాన్ అనే మరో అంతర్రాష్ట్ర దొంగను పీటీ వారెంట్ ద్వారా అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి రూ. 5.50 కోట్ల విలువ చేసే బంగారు నగలు, ఒక కారు, ఒక బైక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంక్ దోపిడీ కేసును రూరల్ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో కీలకమైన అంతర్రాష్ట్ర దోపిడీ దొంగను అరెస్ట్ చేసి, భారీగా బంగారు నగలు సహా వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ వెల్లడించారు. పోలీసులు వివరాల ప్రకారం.. గత సంవత్సరం జూలై 27న తూముకుంట వద్ద ఉన్న ఎస్బిఐ బ్యాంక్‌లోని లాకర్లను గ్యాస్ కట్టర్‌తో తెరిచి సుమారు 11 కేజీల బంగారు నగలను అంతర్రాష్ట్ర దొంగలు దోచుకెళ్లారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు విస్తృత దర్యాప్తు చేపట్టారు.ఈ దొంగలు వ్యసనాలకు బానిసలై సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో దేశంలోని అనేక ప్రాంతాల్లో బ్యాంక్ దోపిడీలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది. తూముకుంట బ్యాంక్ దోపిడీ అనంతరం కూడా పలు చోట్ల వీరు దొంగతనాలకు పాల్పడ్డారని పోలీసులు తెలిపారు. ఈ ఇద్దరు దోపిడీ దొంగలపై దేశంలోని వివిధ రాష్ట్రాల్లో మొత్తం 14 దోపిడీ కేసులు నమోదైనట్లు ఎస్పీ సతీష్ కుమార్ వెల్లడించారు. ఇంకా రికవరీ కావాల్సిన కొంత బంగారు నగల కోసం దర్యాప్తు కొనసాగుతోందని ఆయన తెలిపారు.

## టీడీపీ, వైసీపీ నేతల ఘర్షణ.. తీవ్ర ఉద్రిక్తత



ఏపీ న్యూస్, 01 జనవరి (ఇది కద నిజం): అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. వైసీపీ, టీడీపీ నేతలు, కార్యకర్తల మధ్య ఘర్షణ చెలరేగింది. యల్లనూరులో న్యూ ఇయర్ వేడుకల జరుపుకుంటున్న నేపథ్యంలో రెండు వర్గాల మధ్య వివాదం నెలకొంది. దీంతో పరస్పరం కర్రలతో దాడులు చేసుకున్నారు. ఈ దాడుల్లో వైసీపీ జెడ్పీటీసీ బోగాతి ప్రతాప్ రెడ్డి సహా నలుగురికి తీవ్ర గాయాలు గాయాలయ్యాయి.టీడీపీ నేతల దాడికి నిరసనగా వైసీపీ ధర్నాఅయితే టీడీపీ శ్రేణుల దాడికి నిరసనగా వైసీపీ నేతల ధర్నాకు దిగారు. ఈ సమయంలోనూ రెండు వర్గాలు దాడులు చేసుకున్నాయి. దీంతో గాయాలతోనే యల్లనూరు పీఎస్ వద్ద జెడ్పీటీసీ బోగాతి ప్రతాప్ రెడ్డి, వైసీపీ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. తమపై దాడి చేసిన టీడీపీ శ్రేణులపై కేసులు నమోదు చేయాలని పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించారు. దీంతో ఫిర్యాదును స్వీకరించి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. మరోసారి ఎలాంటి ఉద్రిక్తతలు చోటు చేసుకోకుండా గ్రామంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.